# చిన్నికోసం : :

రచన : శ్రీ పప్పు చిట్టిదాసు.

అల్లారు ముద్దుల చిన్ని నుంచి ఉత్తరం కోసం ఎదురు చూస్తోంది సుందరమ్మ. చిన్నికి, బామ్మ, తనకు చిన్ని - తన్ను పెడుతూన్న బాధలు వారం వారం చిన్నికి వ్రాస్తూనే వుంది సుందరమ్మ. చిన్ని మౌనంగా వూరుకోని, ఇప్పుడు, ఇన్నాళ్ళకు ఉరమని పిడుగులాగ ఉత్తరం వ్రాసింది.

రాజనిథాసీగా బ్రతుకుతున్న చిన్ని. ఎంత తహసీలుదారు భార్య అయినా తన కూతురే! చరిత్ర విహీన కూతురే!!

చిన్నికి అమ్మ పాల్లెరుగని వయస్సు కంటే మెరిగిన వయస్సే యెక్కువ. యుక్త వయస్సు వచ్చాక, పెండ్లి చేయడానికి అమ్మ పడిన యాతన - బామ్మ చూపిన బ్రతుకు తెరువుల, తారతమ్యాలు చిన్ని అంటే శారదకేం తెలియనివి కావు.

పదవ తరగతి పాసయిన నుంచి వివాహం అంతస్థయిన వారితో చేస్తే బాగుండుననే అమ్మ తపన. చేలోపు వాళ్ళకిస్తే యెంపు దుండదు, వ్యాపారం దెబ్బతినదు, అనే అమ్మ ఆలోచన. అడకత్తెరలో పోకచెక్కలా ఎన్ని విధాల సతమతమయినదో సుందరమ్మ. శారద పి. యు. సి. చదివి పాసయింది ఉద్యోగం చేద్దామని టైపు షార్టుహేండు నేర్చుకుంది. బామ్మకిదిన్ని సొంపు దండుగ పనులే - కాని చిన్ని తల్లి కలా అనిపించలేదు.

సుందరమ్మ తగిన వాళ్ళ అభిమానంతో ఆర్జించిన ధనం శారద విద్యాబుద్ధులు బామ్మ హాటేలు వ్యాపార విషయాన్ని చాటుపరచాయి. అవ్యర్థన్ని కట్టుకున్నా గుట్టుగా కాపురం చేసి, కన్న ఒక్కగానొక్క పిల్లను కట్టుదిట్టంగా పెంచినట్టే నిరూపించింది. పోషాక్కూడ గట్టుకుంది సుందరమ్మ.

బామ్మ హుటేలు వ్యాపారం చేస్తూ గారవంగా తన కొడుక్కు సుందరిని చేసింది. సుందరి చక్కని చుక్క. సాము, గారడీ లెన్నో చేసింది. ఎవరేం నోరెత్తినా దుమ్మెత్తి పోసేది బామ్మ. సుందరిని అలా కడుపులో దాచుకుంది. శారద పుట్టాక సుందరమ్మ గెడింపు బాగా మరిగింది. తనకి కొడుక్కి కాకుండా పెరిగిందే అని బామ్మ బాగోతం, మనసుడికింది.

సోమాయి బామ్మ కొడుకు. సుందరం భర్త అనడం కంటే అలా అంటేనే బాగుంటుంది. అతన్ని కాదని సుందరి ప్రేమకు చిక్కింది. శారదకు పెండ్లయింది. సుందరి ప్రేమకు తెర తొలగింది. ఆ పెద్దమనిషితో పెండ్లి పెళ్ళాం, మురిపాలు బారుగా తీర్చుకోసాగింది. ఆయన కదివరకే పెళ్ళాం, పిల్లలు. అటూ యిటూ కాస్త తిరిగి ఆస్తి కర్పూరం అయింది. పెళ్ళి, పెళ్ళాం, పిల్లలు అతన్ని వదలలేదు. అంతకు యెక్కువ మక్కువగల సుందరి మరీ వదలలేదు. అదే బామ్మకి కడుపుమంట' విటకత్తెకు కాని పని మానీమని, సుందరిని వేపుకు తింటోంది ఎవరికి చెప్పుకుంటుంది, అలా దిగమింగితే బాధ బరువై పోతుంది. అందుకే వారం వారం విన

రంగా చిన్నికి అమ్మ వ్రాసుకుంది. కడుపున పుట్టింది. కష్టాలనుంచి బయట పడింది. కాస్త నిబ్బరం చెప్పక పోతుందా అని యెదురు చూచింది.

చిన్ని ఉత్తరం వ్రాసింది. బామ్మ వెళ్ళి, ముఖ్తసరంగా శారదకేం చెప్పిందో ఉత్తరం వ్రాసింది.

అమ్మా,

ఆడినభాగోతం చాలు, అతడ్ని వదలి నా గౌరవం కోసం అయినా సంసారివిగా బ్రతుకు, యిలాంటి ధోరణలో ఉందా ఉత్తరము.

ఆ ఉత్తరంలో సుందరమ్మ చాలా దిగజారి పోయింది. డబ్బు గడించాక గడించిన మార్గం చాలా నీచమని చిన్ని తనకు చూపడమా? ఆ విషయం తనకు తెలియక ఇంత కాలంసానిలా బ్రతికినదా? ఇప్పుడు సంసారిగా మహా పతి వ్రతగా బ్రతకమని నీతిబోధా? ఇది నా కూతు రేనా-నేనెలాంటి నిప్పులాంటి మనిషినో యెరుగదా? ఎందుకు దిగజారిపోయి, నీరుగారి బొగ్గయిపోయినదో శారదకు తెలియదా?

ఆయన భార్య కుష్ఠురోగి-హోటల్ భోజనము నా వద్దన సేవలు-నా చిన్ని భావికి నే పరచిన పొంగు అతనికి భార్య, నాకు భర్త వుండటం నాకు ఒకేలాంటి సత్యం. అవసరాలే అనుబంధాలై-శారద పెండ్లి అంత హోదాగా జరగడం. ఆ మాటకొస్తే అతని పలుకుబడేక దా అల్లుడికి తహసీల్దారు పదవి ప్రసాదం.

ఇంతెందుకు ఆయనకు తనేం కాకముందే బామ్మ అతనిని 'నా పెద్దకొడుకు' అనడం, శారద నాన్నగారవడం ముసిపోవడం-తన ఆటంకం-యెంతసిరిని కాళ్ళ తన్నుకోవాలో! అయినా ఆడపుట్టుక అంటు లేకుండా వుండ లేక పోవడం తనకే పరిమితమా?

ఇప్పుడా మహామనిషి-సిరితొలగినవాడగుట బామ్మకి ఏమీ కాదు, శారదకి ఏమీ కాదు. నాకూ ఏమీ కాకూడదా? యెలా? కుక్క కేనా విశ్వాసం వుంటుందే-సుందరమ్మ అంత రాంతరాలలో రగులుతున్న రప్పిది.

చిన్నీ! నీకోసం యెన్నో చేశాను. కొన్ని నాకూ సుఖాన్నిచ్చాయి. వేలెత్తి చూపావు అవ్యక్తుని భార్య అందరికీ అలుసే అదే నీకు కాకూడదని. నేను దహించుకు పోయి నీకు వెలుగిచ్చాను. కాలి కాలి మసి నుసి అయి పోయాను. నా చిన్నికోసం నేనేమైనా ఫరవా లేదు. సుందరమ్మ గుండెపోటుతో పోయింది పాపం!

★

ఒకతను నవలలు అమ్మే షాపులోకి వెళ్ళి చేతిలో పుస్తకంపట్టుకున్న యజమానితో-

అది "ఇస్తావా? చస్తావా!" అని అడిగాడు.

యజమాని (దూకుడుగా) ఎవడివయ్యా నువ్వు? జాగ్రత్త మాటలు తిన్నగా రానియ్. బుర్ర రామకీర్తన పాడిస్తానేమనుకున్నావో!!

అతను:- అదికాదండీ! నేనడిగింది మీ చేతి లోని పుస్తకం పేరు "ఇస్తావా? చస్తావా!" అని.

వి. నారాయణ,
మిట్టపల్లి.